క్లుప్తంగా

వీహెచ్‌పీ విభాగ్ సహ కార్యదర్శిగా రాచయ్య



మఠం రాచయ్యను సన్మానిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: విశ్వహిందూ పరిషత్ పాలమూరు విభాగ్ సహ కార్యదర్శిగా మఠం రాచయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం వీహెచ్‌పీ షాద్‌నగర్ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని అత్యుత్తమ బాధ్యతలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షుడు రంగయ్య, కార్యదర్శి బాలబ్రహ్మచారి, జిల్లా సేవప్రముఖ్ నాగేశ్వర్, బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ అశోక్, శ్రీకృష్ణ, హన్మంత్‌రెడ్డి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బోనాల పండుగ ప్రత్యేకం

తాండ్ర విశాల



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తాండ్ర విశాల

కేశంపేట: మహిళలకు బోనాల పండుగ ప్రత్యేకమైనదని స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో బుధవారం కోట మైసమ్మ, పోశమ్మ బోనాల పండుగను నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాల పాల్గొని మాట్లాడారు. అంటువాధ్యులు సోకకుండా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవార్లకు మహిళలు బోనాలను సమర్పిస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ ప్రణీత్‌రెడ్డి, లక్ష్మినారాయణ, లక్ష్మయ్య, శంకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమస్తును సద్వినియోగం చేసుకోండి



మహిళలతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నమో ఆరోగ్యమస్తు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద, హాజిపల్లి, రంగంపల్లి, పీర్లగూడ, వెంకట్‌రెడ్డిపల్లి, గిరాయిగుట్టతండలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నమో ఆరోగ్యమస్తు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి.. మందులను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. నమో ఆరోగ్యమస్తు కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని తెలిపారు. ప్రదీప్, సుధాకర్, శ్రీనివాస్, గంగాధర్, సుభాష్‌రెడ్డి, శివకృష్ణ, రమేష్, భరత్, సురేష్, గణేశ్ పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య



వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి/చేవెళ్ల: టంగుటూరు–మోకిల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అధికారులను ఆదేశించారు. బుదవారం బ్రిడ్జి పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. నిర్మాణ సమయంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

మొయినాబాద్ రూరల్: గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎత్‌మార్‌పల్లి సర్పంచ్ గుండాల నవనీతరాజు తెలిపారు. ఎత్‌మార్‌పల్లి గ్రామ నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు.



కొత్తూరు: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కేశంపేట: రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

- రేవంత్ వాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్
- దిష్టిబొమ్మలను దహనం చేసిన నేతలు

కొత్తూరు: కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. సాగుకు ఉచిత విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బుధవారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, అంతే కాకుండా రైతులకు సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న ప్రోత్సాహంతో సాగు విస్తీర్ణం పెరిగిందని పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా హస్తం నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాదవ్, రవీందర్, శ్రీనివాస్, జనార్దనాచారి, రమేష్, యాదగిరి, జైపాల్, రాములు, లింగంనాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విధానాలు రైతులకు వ్యతిరేకం

కేశంపేట: కాంగ్రెస్ పార్టీ విధానాలు రైతులకు వ్యతిరేకమని ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ విమర్శించారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, లక్ష్మినారాయణగౌడ్, జమాల్‌ఖాన్, అంజిరెడ్డి, నవీన్‌కుమార్, ధన్‌రాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులే బుద్ధి చెబుతారు

చేవెళ్ల: రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుంది.. 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదని ఇటీవల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులు తప్పుబడుతున్నారు. ఈ నేపథ్యంలోనే చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ ఆదేశాల మేరకు రేవంత్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. చేవెళ్ల మండలంలోని 37 గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రైతు సంఘం అధ్యక్షుడు నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగులు, పామెన సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణచారి, నాయకులు వెంకటేశ్, గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.



చేవెళ్ల: పామెనలో..

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

కొందుర్గు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సాగు ఉచిత విద్యుత్‌పై ఆయన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హాఫీజ్, నాయకులు దర్గ రామచంద్రయ్య, బల్వంత్ రెడ్డి, యాదయ్య, బంగారు రాములు, స్వామి, వెంకటేశ్ పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండలంలో..

శంకర్‌పల్లి /చేవెళ్ల: శంకర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాలతో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలను తప్పుబట్టిన కాలె

మొయినాబాద్ రూరల్: వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ తప్పుబట్టారు. బుధవారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ చౌరస్తా, అజీజ్‌నగర్, బాకారం, నాగిరెడ్డిగూడ, జీవన్‌గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవూఫ్, బాకారం మాజీ సర్పంచ్ సుధాకర్, జీవంతు, రాంచందర్, చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు..

షాబాద్: రేవంత్‌రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి, తాళ్లపల్లి గ్రామాల చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు తప్పవని, ఆ పార్టీ నేతలే పరోక్షంగా చెబుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే అందరు సంతోషంగా ఉంటారన్నారు.



మొయినాబాద్ రూరల్‌లో..



షాబాద్‌లో..

ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే

- రేవంత్ వ్యాఖ్యలను వక్రీకరించిన బీఆర్ఎస్
- పార్టీ ఆధరణ చూసి ఓర్వలేకే నిందలు
- కాంగ్రెస్ నేతల మండిపాటు
- కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం

కొందుర్గు: అధికార బీఆర్ఎస్ నేతలు, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా తలపడుతున్నారు. వ్యవసాయ రంగానికి మూడు గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేస్తున్నాయి. అయితే కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల సబ్‌స్టేషన్ల ఎదుట బుధవారం కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేన్నారు. రైతులకు రుణమాఫీ చేసి రైతుల పక్షాన మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజు, నాయకులు పురుషోత్తంరెడ్డి, నరేందర్, రమేష్, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించినందుకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. కొత్తూరు, నందిగామ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి నందిగామ సబ్ స్టేషన్ ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంతో రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని గుర్తుచేశారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఎంపీటీసీలు దేవపల్లి కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నాయకులు బుచ్చయ్య, శ్రీశైలం, సతీష్, జ్ఞానేశ్వర్, రూప్ సింగ్, రామస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

మొయినాబాద్: 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్ ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ బుధవారం మొయినాబాద్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చామని గుర్తుచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గు: చౌదరిగూడలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నందిగామ: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మొయినాబాద్‌లో..

మొక్కలు నాటి పెంచాలి...

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి పిలుపునిచ్చారు. మండలంలోని తోల్‌కట్టలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు స్మృతివనంలో కాలె యాదయ్య, సురభి వాణిదేవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన పచ్చదనం, పరిశుభ్రత నెలకొందన్నారు. హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని కొనియాడారు. నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ పెంచితే మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, తోల్‌కట్ట మాజీ ఎంపీటీసీ రవీందర్, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని పీవీ స్మృతివనంలో మొక్కలు నాటుతున్న కాలె యాదయ్య, వాణిదేవి

బెల్టుషాపులను నియంత్రించాలి

కొత్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టుషాపులు (మద్యం) దుకాణాలను నియంత్రించాలని సీపీఐ మండల కార్యదర్శి షకీల్ అధికారులను కోరారు. మద్యం అందుబాటులో ఉండడం వల్ల యువతతో పాటు వృద్ధులు మత్తుకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో గొడవలకు దిగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టుషాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సర్వేను అడ్డుకున్న ఓనర్లు

నందిగామ: నందిగామ శివారు వేణుగోపాల్ నగర్ కాలనీలో బుధవారం సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్‌ను ప్లాట్ల ఓనర్లు అడ్డుకున్నారు. సర్వే నంబర్ 1584, 1585, 1591 నుంచి 1595 వరకు, 1642, 1643 తదితర నంబర్లలో సుమారు 100 ఎకరాల్లో 20 ఏళ్ల క్రితం ఓ వ్యక్తి గ్రామ పంచాయితీ అనుమతితో వెంచర్ వేశారు. అయితే అప్పట్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు కబ్జాలో ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి సర్వే నంబరు 1643లో తన భూమి 6 ఎకరాల 38 గుంటలు ఉందని సర్వే చేసి హద్దు రాళ్లు చూపించాలని మండల సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో బుధవారం మండల సర్వేయర్ బీమ్లానాయక్ సర్వే చేయడానికి రావడంతో ప్లాట్ల ఓనర్లు అడ్డుకున్నారు. తమ ప్లాట్లలో సర్వే చేయడమేమిటని ప్రశ్నిస్తూ.. అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాలు వాగ్వాదానికి దిగాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

విద్యాసంస్థల బంద్ సక్సెస్

చేవెళ్ల: విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 25వేల పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యాంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని పేర్కొన్నారు. బంద్ పిలుపు నేపథ్యంలో ముందస్తుగా నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

కొందుర్గులో..

కొందుర్గు: ప్రభుత్వం పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొందుర్గు, చౌదరిగూడ, ఇంద్రానగర్ తదితర పాఠశాలలను మూయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హరికృష్ణ, బాల్‌రాజ్, సాయితేజ, నవీన్, యాదగిరి, బన్నీ పాల్గొన్నారు.

రథయాత్రను విజయవంతం చేయండి



సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షుడు అశోక్‌కుమార్

చేవెళ్ల: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించి.. వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బస్సుయాత్రలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. పాత పెన్షన్ సాధనలో అందరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పాత పెన్షన్‌ను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉపాధ్యక్షుడు దర్శన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు తాహేర్ అలీ, చేవెళ్ల మండల విద్యాధికారి అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయసంఘాల నాయకులు మహ్మమద్ ఖాజాపాషా, అక్బర్, గణేశ్, శ్రీనివాస్ రెడ్డి, రాంచందర్, వెంకటేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



నియామక పత్రం అందజేస్తున్న వీరేష్

పార్టీ మండల అధ్యక్షుడు వీరేశ్

కేశంపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ స్పష్టం చేశారు. మండలంలోని కొండారెడ్డిపల్లి, కాకునూర్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కాకునూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా కొడూరు శ్రీశైలం, కొండారెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా శెట్టి సుదర్శన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వీరేశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, పెంటయ్య, గిరి యాదవ్, ప్రకాష్, బాలాజీ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మండలంలోని పుట్టొనిగూడ గ్రామ పంచాయతీలోని కంకిరాళ్ల తండాలో విద్యుత్ షాక్‌తో కిషన్ అనే వ్యక్తి బుధవారం మృతి చెందగా.. అంత్యక్రియల కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ రూ. 5వేలు ఆర్థికసాయం చేశారు.

కేసీఆర్ స్ఫూర్తితో 'పల్లెపల్లెకు అవినాశ్‌రెడ్డి'

షాబాద్: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుకోవడానికి పల్లెపల్లెకు అవినాశ్‌రెడ్డి కార్యక్రమం ఎంతో దోహద పడుతోందని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండలంలోని లక్ష్మరావుగూడ, తాళ్లపల్లి, ఏట్ల ఎర్రవల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి.. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మారుమూల పల్లెలు కూడా ప్రగతి పథకంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌లు అనిత, పెంటయ్య, ఎంపీటీసీ సునీత, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు, మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సతీష్‌రెడ్డి, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మునీర్, నాగిరెడ్డి, చెన్నారెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, కిష్టయ్య, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

ప్రొటోకాల్ పాటించరా?

షాబాద్: రాజ్యాంగం కల్పించిన హక్కులను బీఆర్ఎస్ నాయకులు హరిస్తున్నారని ఏట్ల ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ పీసరి అనితా సురేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా భూమి పూజ చేయడంపై మండిపడ్డారు. గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ తీర్మానంతోనే సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు.

గంగమ్మ, గౌరమ్మకు బోనం ఎత్తంగా..

మొయినాబాద్: డప్పుల చప్పుళ్ల, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య ఆషాడ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మొయినాబాద్ మండల కేంద్రంతో పాటు పెద్ద మంగళారం, సురంగల్, శ్రీరాంనగర్ తదితర గ్రామాల్లో బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పెద్దమంగళారం, మొయినాబాద్ బోనాల ఉత్సవాల్లో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రజలను చల్లంగా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నామని తెలిపారు. పెద్దమంగళారంలో చేవెళ్ల టీపీసీసీ సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో సర్పంచ్‌లు నరోత్తంరెడ్డి, లావణ్యఅంజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, , ఏఎంసీ వైస్ చైర్మన్ రవూఫ్, మాజీ జెడ్పీటీసీ అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బోనమెత్తిన మహిళలు

మొయినాబాద్‌రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. అమ్డాపూర్, కాశీంబౌలి, నక్కలపల్లి, నదీమ్‌నగర్ గ్రామాల్లో బోనాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. బుధవారం పోచమ్మకు మహిళలు నైవేద్యాన్ని సమర్పించారు. అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

ఉత్సాహంగా బోనాలు

షాబాద్: షాబాద్ మండలంలో తిమ్మారెడ్డిగూడ, బోడంపహాడ్ గ్రామాల్లో ఉత్సాహంగా బోనాలు జరుపుకున్నారు. బుధవారం మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించారు.శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శకుంతల, కృష్ణారెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, ఎంపీటీసీలు సునీత, సరళ, మాజీ ఎంపీటీసీ పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రంజిత్‌రెడ్డి, కాలె యాదయ్య



అమ్డాపూర్‌లో నెత్తిన బోనంతో పోచమ్మ సన్నిధికి వెళ్తున్న భక్తులు



షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో ఊరేగింపుగా బోనాలు